# డిసెంబర్ మాసం లో ఉద్యాన పంటలలో చేయవలసిన పనులు

| | |
|---|---|
| **మామిడి** :మామిడిలో పూమొగ్గలను ఉత్తేజ పరిచి త్వరగా పూత తెప్పించడానికి, ఆడ పూల శాతం పెంచడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా.+బోరాన్ 2 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పూమొగ్గ దశలో తేనె మంచు పురుగు నివారణకు లీటరు నీటికి మొదటి దశలో క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. కలిపి పూత మొదలయ్యే సమయం , పిందెలు తయారయ్యే సమయంలో , ఆకుల పైనే కాకుండా మొదళ్ళ పైన , కొమ్మలపైన కూడా పిచికారి చేయాలి. రసం పీల్చే పురుగులను అదుపు చేయడానికి మొగ్గ సమయంలో లీటరు నీటికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. |  తేనె మంచు పురుగు |

<table>
<tr>
<td>అరటి: అరటి తోటల్లో కలుపు లేకుండా శుభ్రంగా ఉంచి , తల్లి చెట్టు చుట్టూ వచ్చే పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. అలాగే అవసరాన్ని బట్టి నీటి తడి ఇవ్వాలి. నులిపురుగులు ఆశిస్తే మొక్కకు 25- 40 గ్రా. కార్బోఫ్యూరాన్ గుళికలు మొక్క మొదలు దగ్గర 10 సెం.మీ. లోతులో వేసి మట్టితో కప్పి తేలికపాటి తడి ఇవ్వాలి. తెల్ల చక్కరకేళి రకానికి నాలుగో దఫా ఎరువులు వేయాలి.</td>
<td><br>నులిపురుగులు ఆశించిన అరటి తోట</td>
</tr>
<tr>
<td>చీనీ,నిమ్మ: చీనీ,నిమ్మకి సిఫారసు చేసిన ఎరువులు వేయాలి. వేరుకుళ్ళు రాకుండా మంకోజెబ్ 25గ్రా./10 లీటర్లు లేదా కార్బెండాజిమ్ 2 గ్రా. ఒక లీటరు లేదా 1 శాతం బొర్డో మిశ్రమం నీళ్ళలో కలిపి చెట్ల మొదళ్ళలో పాదంతా తడిచేలా పోసుకోవాలి.<br>తదుపరి 90 కిలోల పశువుల ఎరువులో 3 కిలోల ట్రైకోడర్మా మరియు 3 కె.జి.ల సుడోమోనాస్ కలిపిన మిశ్రమాన్ని వారం రోజుల తర్వాత ఒక్కొక్క చెట్టుకి 10 కిలోల చొప్పున వేయాలి.</td>
<td><br><br>నిమ్మలో వేరు కుళ్ళు</td>
</tr>
</table>

**ఉసిరి:** బెరడును ఆశించే పురుగుల నివారణకు, పురుగు విసర్జించిన పదార్థాన్ని తీసివేసి రంధ్రాలల్లో డైక్లోరోవాస్ 1 మి.లీ. లేదా కిరోసిస్ లేదా డైమిథోయేట్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపిన మందును రంధ్రాల్లో పోయాలి.



ఉసిరిలో బెరడు పురుగు

**బొప్పాయి :** మొక్కలు నాటే 15 రోజుల ముందు 40 x40x40 సెం.మీ. గుంతలు తీయాలి. గుంతలపై మట్టికి 5 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి , 20 గ్రా. అజోస్పైరిల్లం , 20 గ్రా. పాస్ఫో బ్యాక్టీరియా వేసి బాగా కలిపి గుంత నింపాలి. 45-60 రోజుల వయస్సున్న 15 సెం. మీ. పొడవున్న మొక్కలని గుంతలో సాయంత్రం పూట నాటుకోవాలి. తోట చుట్టూ మొక్కలు నాటాడానికి 15 రోజుల ముందే రెండు వరుసల ఆవిశ ,ఆముదం, మొక్కజొన్నను ఆకర్షక పంటలుగా వేసు కోవడం వల్ల వైరస్ తెగుళ్ళ వ్యాప్తిని తగ్గించవచ్చు. తెల్ల దోమ నుంచి మొక్కలను



బొప్పాయి లో వైరస్ తెగులు

<table>
<tr>
<td>కాపాడుకునేందుకు ఎకరాకు 12-15 పసుపు రంగు అట్టలను తోటలో అమర్చాలి. నివారణకు వేపనూనె 2.5 మి.లీ.+ అసిఫేట్ 2.5 గ్రా.+ జిగురు 0.5 మి.లీ. ఒక లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. డ్రిప్ పద్ధతిలో చిన్న మొక్కలకు 2 రోజులకు, ఒక్కో మొక్కకి 8 లీ. పెద్ద మొక్కలకు రోజుకు 20-25 లీటర్ల నీటిని పెట్టాలి.</td>
<td></td>
</tr>
<tr>
<td>సపోటా: కాయలు ఎదిగే దశలో ఉన్నప్పుడు కాయ తొలుచు పురుగు ఆశించకుండా వేప గింజల కషాయం 5 శాతం లేదా వేపనూనె ( 0.15 శాతం) 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నప్పుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి .లీ. ఒక లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను పిచికారి చేయాలి.<br><br>ఆకు జల్లెడ గూడు పురుగు యొక్క తీవ్రత తగ్గించుకోవడానికి 2.6 ఎం.ఎల్ క్లోరిపైరిఫాస్ కలిపి పిచికారి చేయాలి.</td>
<td>




సపోటా లో కాయతొలుచు పురుగు

</td>
</tr>
</table>

**క్యాబేజీ, కాలీఫ్లవర్ :** పంటల నాశించే డైమండ్ బ్యాక్ మాత్ నివారణకు వారానికి ఒకసారి చొప్పున ఎన్.పి.వి.(N.P.V) వైరస్ ద్రావణం (250 లార్వల్ ఇక్వివాలెంట్ 200 లీటర్ల నీటికి కలిపి) నాలుగు సార్లు పిచికారి చేయాలి.

ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు రైమాన్ 1 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి కోతకు 15 రోజుల వ్యవధి ఉండేలా పిచికారి చేయాలి.

ఆవాలు పంటను ఆకర్షణ పంటగా క్యాబేజీ , కాలీఫ్లవర్ పంటల్లో వేసుకోవాలి.



క్యాబేజీలో డైమండ్ బ్యాక్ మాత్

**ఉల్లి:** ఉల్లి నాట్లను డిసెంబరు 15 లోపు పూర్తిచేయాలి.

**ఆయిల్ పామ్:**

మొవ్వు ఆకు మొదట పసుపు పచ్చగా మారి క్రమేణా గోదుమరంగులోకి మారుతుంది. తెగులు సోకిన మొవ్వు ఆకులు కుళ్లి పోయి క్రమేణా మొదలు నుండి వ్రేలాడుతాయి. మొవ్వు ఆకు మొదలు లోని కణజాలం పూర్తిగా కుళ్లటం వలన మొవ్వు ఆకును లాగినప్పుడు సులభంగా ఊడి వస్తుంది. కుళ్లిన మొవ్వు నుండి దుర్వాసన వస్తుంది.

యజమాన్యం:



| | |
|---|---|
| తెగులు సోకిన మొవ్వు భాగాన్ని లాగి కుళ్ళిన భాగాన్ని తీసివేయాలి. దాని మీద కార్బండిజిమ్ 20 గ్రా. 100 మీ.లీ. నీటికి కలిపి పల్చటి ముద్దలా చేసి పూయాలి. దీనితో పాటు మోనోక్రోటోఫాస్ 1మీ.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకి శుభ్రపరిచిన మొవ్వు భాగం లో పూయడం వలన పురుగులు ఆశించకుండ అరికడుతుంది. | <br><br>ఆయిల్ పామ్ లో మొవ్వ కుళ్ళు తెగులు |
| చామంతి : చామంతి ఆకుల పై తెల్లటి బూజు పెరుగుతుంది. ఆకులు రాలిపోతాయి. దీని నివారణకు 2.5 గ్రా. గంధకం ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. | <br><br>చామంతిలో బూడిద తెగులు |

**గులాబీ:** తోటల్లో ఆకు , మొగ్గ తొలుచు పురుగుల నివారణకు స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. లేదా ఇండాక్సీకార్బ్ 1 మీ.లీ. ఒక నీటికి కలిపి పిచికారి చేయాలి.



మొగ్గ తొలుచు పురుగు

**మల్లె:** తోటలో ఆకులను దూసి , ఎరువులు వేసి నీటి తడులు ఇవ్వాలి. ప్రతి మొక్కకు 8-10 పశువుల ఎరువుతో పాటు 90 గ్రా. నత్రజని , 120 గ్రా. భాస్వరం , పొటాష్ ఎరువులను కొమ్మ కత్తిరింపులు చేసిన వెంటనే ఇవ్వడం ద్వారా పూలు త్వరగా వచ్చే అవకాశముంది.

**పసుపు:** ఆఖరి దఫా ఎరువులు ఈ మాసం మొదటి పక్షం లోపల వేయాలి. దుంపకుళ్ళు ఆశిస్తే 3 గ్రా. మెటలాక్సిల్ లేదా 3 గ్రా. మంకోజెబ్ +2 మి.లీ. మోనోక్రోటోఫాస్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని మొక్క పాదుల దగ్గర నేల తడిచేలా పోయాలి. దుంపకుళ్ళు ఆశించినప్పుడు నీటి తడుల మధ్య వ్యవధి పెంచాలి.



పసుపులో దుంప కుళ్ళు

**మిరప:** సిఫారసు చేసిన ఎరువులు వేసి , అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టి , అంతర కృషి చేసి, నీటి తడులివ్వాలి

| | |
|---|---|
| **దనియాలు:** రెండో సారి కలుపు తీయాలి. తేలికపాటి తడినివ్వాలి. బూడిద తెగులు నివారణకు, లీటరు నీటికి 1 గ్రా. కార్బండాజిమ్ లేదా గంధకం 3 గ్రా. లేదా కెరాథేన్1 మీ.లీ. , పేనుబంక నివారణకు డైమిథోయెట్ 2 మీ.లీ. కలిపి పిచికారి చేయాలి. |  **దన్యాలలో బూడిద తెగులు** |
| **అల్లం:** ఆలస్యంగా నాటుకున్న చోట్ల విత్తన దుంపల సేకరణ కొనసాగించాలి. |   **అల్లం** |
| **మెంతి:** రెండో సారి కలుపు తీసి , గొర్రు గుంటకలతో అంతరకృషి చేయాలి. బూడిద తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడిని కలిపి పంట నెల రోజుల వయస్సప్పుడు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. లేదా ఎకరాకు 10 కిలోల గంధకం పొడిని చల్లి నివారించవచ్చు. |  **మెంతిలో బూడిద తెగులు** |